




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :98 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం 01 ఫిబ్రవరి 2026




# ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

## గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర

- -ఏపీలో ఇ-సైకిళ్లపై రూ.10 వేల రాయితీ ప్రకటించిన ప్రభుత్వం
- -24 గంటల్లో 5,555 సైకిళ్లు పంపిణీ చేసి గిన్నిస్ రికార్డు
- -కుప్పంలో 3 కిలోమీటర్లు ఇ-సైకిల్ నడిపిన సీఎం చంద్రబాబు
- -రూ.35 వేల సైకిల్‌ను రూ.25 వేలకే పొందే అవకాశం
- -ఇ-మోటరాడ్ సంస్థతో ఒప్పందం.. కుప్పంలోనే అసెంబ్లింగ్

ఏపీలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు పర్యావరణ హిత ఇ-సైకిళ్లను భారీ రాయితీపై అందిస్తోంది. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా కుప్పంలో 24 గంటల వ్యవధిలో 5,555 ఇ-సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. పర్యావరణ హితమైన కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.రూ.10 వేల సబ్సిడీ.. రూ.25 వేలకే సైకిల్ ఇ-మోటరాడ్స్ అనే సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, రూ.35,000 విలువైన ఒక్కో ఇ-సైకిల్‌పై ప్రభుత్వం రూ.10,000 రాయితీ కల్పిస్తోంది. దీంతో ప్రజలు కేవలం రూ.25,000 చెల్లించి ఈ సైకిల్‌ను సొంతం చేసుకోవచ్చు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే ఈ సైకిల్ 40 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. విశేషమేమిటంటే ఈ సైకిళ్లను కుప్పంలోనే ఇ-మోటరాడ్ సంస్థ అసెంబుల్ చేస్తోంది.సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ సైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తూంసీలోని ప్రజావేదిక వద్దకు ఆయన దాదాపు 3 కిలోమీటర్ల దూరం ఇ-సైకిల్‌పై ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం గిన్నిస్ రికార్డు సాధించినందుకు గాను చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, కుప్పం ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు. "ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేశారు, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం" అని పేర్కొన్నారు. ఇ-సైకిళ్లకు పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఛార్జింగ్ చేసుకోవచ్చని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.

# గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు: ఇస్రో ఛైర్మన్

- వ్యోమగాముల భద్రత దృష్ట్యా మానవరహిత రాకెట్ల ప్రయోగం
- మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడి
- రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామన్న ఇస్రో ఛైర్మన్



తొలి మానవరహిత అంతరిక్ష ప్రయాణ మిషన్ 'గగన్‌యాన్'కు సిద్ధమవుతున్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన 8 వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని తెలిపారు. వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు.రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవరహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరలో ఉంటుందని తెలిపారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ చేపట్టగా, ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందని అన్నారు.మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో వ్యోమమిత్ర రోబోను అంతరిక్షంలోకి పంపనున్నారు. కాగా, 2027లో చేపట్టనున్న గగన్‌యాన్ మిషన్ కోసం వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన విషయం తెలిసిందే.

# పథకాల అమలు తీరుపై ముఖ్యమంత్రి ఆరా

- - కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- -బెగ్గిపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ
- -లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు విచారణ
- -ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందజేత



ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారు. శనివారం ఆయన బెగ్గిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి, వారిని ఆప్యాయంగా పలకరించారు.గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలను విచారించి, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందించారు.మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్నతాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛను అందజేసి వారికి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రే నేరుగా తమ ఇంటికి వచ్చి పింఛను అందించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంలో భాగంగా సీఎం ఈ కార్యక్రమం చేపట్టారు.

# వృద్ధి మంత్రం.. పొదుపు సూత్రం..

# నేడు కేంద్ర బడ్జెట్

- - నేడు కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్
- -రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయంపై దృష్టి సారించే అవకాశం
- -వృద్ధికి ఊతమిస్తూనే ఆర్థిక క్రమశిక్షణ పాటించడంపై ప్రభుత్వం దృష్టి
- -ప్రధాని మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌కు 9వది

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రేపు (ఫిబ్రవరి 1న) పార్లమెంటులో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి బడ్జెట్‌లో వృద్ధి వేగాన్ని కొనసాగిస్తూనే, సంక్షేమ పథకాలకు, ఆర్థిక క్రమశిక్షణకు మధ్య ప్రభుత్వం సమతుల్యత పాటించనుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయం, విద్యుత్, అందుబాటు ధరల్లో గృహ నిర్మాణం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వవచ్చని భావిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో దేశీయ వృద్ధి లక్ష్యాలకు, ద్రవ్యలోటు నియంత్రణకు మధ్య బడ్జెట్ ఒక చక్కటి సమన్వయాన్ని సాధించాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక క్రమశిక్షణ మార్గంలో స్థిరంగా పయనిస్తోంది. కోవిడ్ సమయంలో 9.2 శాతంగా ఉన్న ద్రవ్యలోటును 2026 ఆర్థిక సంవత్సరానికి 4.4 శాతానికి తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ మార్గం నుంచి ప్రభుత్వం పెద్దగా పక్కకు వెళ్లకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్ కాగా, నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించనున్నారు. గత బడ్జెట్‌లో మధ్యతరగతి వినియోగాన్ని పెంచేందుకు పన్ను రాయితీలపై దృష్టి సారించగా, ఈసారి వినియోగాన్ని ప్రోత్సహించే విధానం పరిమితంగానే ఉంటుందని



తెలుస్తోంది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన రంగాల్లో మూలధన వ్యయాన్ని పెంచడంపైనే ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించవచ్చని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. పెట్టుబడిదారులు ప్రభుత్వ రుణాల వివరాలు, ద్రవ్యలోటు లక్ష్యాలు, కొత్త అప్పుల ప్రణాళికలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇటీవల ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2025-26, వచ్చే ఆర్థిక సంవత్సరానికి (ఫీ27) వృద్ధి రేటు 6.8% నుంచి 7.2% మధ్య ఉండవచ్చని అంచనా వేసింది. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 7.4% కంటే కొంచెం తక్కువ. బడ్జెట్ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ఫిబ్రవరి 1 ఆదివారం అయినప్పటికీ స్టాక్ ఎక్స్ఛేంజీలలో పూర్తిస్థాయి ట్రేడింగ్ నిర్వహించాలని నిర్ణయించారు.



# బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా మన అభ్యర్థులు ఉండాలి:

## -రేవంత్ రెడ్డి

బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ జూమ్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అన్నారు.ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే అన్నారు. రెబల్స్ విషయంలో మాట్లాడి స్వయంగా సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి యం రమేష్ మాదిగను చంపడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చీకటి రోజు

అక్షర విజేత ఎమ్మిగనూరు:

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం బొందిమడగల గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టి ఎం రమేష్ మాదిగను నిన్నటి దినమున సాయంత్రం వాకింగ్ కు గ్రామ చివరన వెళ్లగా అదే బొందిమడుగుల గ్రామానికి చెందిన కొంతమంది ఆధిపత్య కులాల వారు కాపు కాచి ట్రాక్టర్ తో ఢీ కొట్టి ఇనుపరాడ్లతో విచక్షణ రహితంగా హత్య చేయడం ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక చీకటి రోజుగా భావిస్తున్నామని ఎంఆర్పిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దయ్య, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ బాధతో మాట్లాడుతూ, ఒక సోదరుని పోగొట్టుకున్నామని ఆంధ్రప్రదేశ్ ఆధిపత్య కులాలుపై నిప్పుల్లాగా మాటలు వర్షం కురిపించడం జరిగింది. టి ఎమ్ రమేష్ మాదిగ అనే మనిషిని చంపొచ్చు ఏమోగాని ఆశయాన్ని చంపలేరని మాట్లాడి ఆయన భౌతికానికి పూలమాలేసి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుని కోరుకుంటూ కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రేపటి దినమున బొందిమడగల గ్రామంలో అంత్యక్రియలు కార్యక్రమం ఉంటుంది. దళిత గిరిజన సోదరులందరూ కూడా పెద్ద ఎత్తున తరలిరావాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జి బాబు , నియోజకవర్గ ఇన్చార్జి



రాజబాబు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకులు గందాలం తాయన్న,జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్ మండల అధ్యక్షుడు మంచోది ఆదాము మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్ మండల ఇన్చార్జి మంచోది రవికుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అనిల్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య ఆశయాలు- ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట అక్షర విజేత

రైతుబంధు, ఎత్తిపోతల పథకాల సృష్టికర్త, మాజీ శాసనసభ్యులు స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య 26వ వర్ధంతి వేడుకలు చిలకలూరిపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. సోమేపల్లి సాంబయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని సాంబయ్య సేవలను కొనియాడారు.

ప్రజా నాయకుడిగా సాంబయ్య ప్రస్థానం

ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ, సాంబయ్య మరణించి 26 ఏళ్లయినా నేటికీ ప్రజలు ఆయనను స్మరించుకుంటున్నారంటే, అది ఆయన వేసిన బలమైన పునాదే కారణమని అన్నారు.

లి బడుగు వర్గాల సంక్షేమం: 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి, ప్రతి గ్రామంలో పేద, బలహీన, మైనారిటీ వర్గాలకు నివేశన స్థలాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేశారని గుర్తుచేశారు.

– రైతు పక్షపాతి: పత్తి, పొగాకు రైతుల సమస్యలపై చిలకలూరిపేట నుండి ఢిల్లీ దాకా పోరాడిన గొప్ప నేత అని కొనియాడారు.

– వినూత్న రాజకీయం: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేందుకు నియోజకవర్గంలోనే తొలిసారిగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, ఒక కొత్త రాజకీయ ఒరవడిని సృష్టించారని తెలిపారు.



సామాజిక సేవలో సాంబయ్య ఫౌండేషన్

సాంబయ్య కుమారులు వెంకటసుబ్బయ్య, వాసు తమ తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను నేతలు అభినందించారు. ఈ సందర్భంగా మురికిపూడి గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఏలగాల నాగేశ్వరరావుకు మర్రి రాజశేఖర్ చేతుల మీదుగా మూడు చక్రాల బండిని అందజేశారు.

నేతల నివాళులుఈ కార్యక్రమంలో పలువురు నేతలు ప్రసంగిస్తూ సాంబయ్య తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు:

– గేరా లింకన్: మర్రి రాజశేఖర్ ని చూస్తుంటే సాంబయ్య ని చూసినట్లే ఉందని, వారి అడుగుజాడల్లోనే రాజశేఖర్ సేవలందిస్తున్నారని అన్నారు.



– ఏవీఎం సుభాని & నిడమానూరి హనుమంతరావు: సాంబయ్య ప్రజల కోసం బ్రతికిన నేత అని, ఆయన వారసుడిగా మర్రి రాజశేఖర్ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు.

– బైరా వెంకట కోటి & సాతులూరి కోటి: నియోజకవర్గ అభివృద్ధిలో సాంబయ్య ముద్ర చెరగనిదని గుర్తుచేశారు.

ప్రత్యేక ఆకర్షణగా రాజకీయ ఐక్యత

సాంబయ్య వర్ధంతి కార్యక్రమంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన మరియు కాంగ్రెస్ పార్టీల ముఖ్య నాయకులు అందరూ పాల్గొని నివాళులర్పించడం విశేషం. ఈ కార్యక్రమంలో నాయుడు రమేష్, వలేటి హిమంతరావు, అచ్చుకోల మురళి, గోవింద్ శంకర్ శ్రీనివాస్, బేతంచెర్ల రామకోటేశ్వరావు, షేక్ సలాం, కోట వేణు మరియు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# బనవాసి నవోదయ విద్యాలయంలో 9వ. 11వ. తరగతిలో ఖాళీ ఉన్న సీట్లను ఫుల్ చేయడానికి దరఖాస్తులు స్వీకరించిన బనవాసి నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్. ఈ. పద్మావతి

అక్షర విజేత ఎమ్మిగనూరు:

7వ తేదీన నవోదయ 9వ, 11వ తరగతి లేటరల్ ఎంట్రీ ప్రవేశ పరీక్ష 2026-27 విద్యా సంవత్సరానికి గాను నవోదయ విద్యాలయంలో ఖాళీగా ఉన్నసీట్ల ప్రవేశం కొరకు 9వ,11వ తరగతిలో లేటరల్ ఎంట్రీ ప్రవేశ పరీక్ష తేది.07.02.2026 శనివారము నిర్వహించబడును. విద్యాలయంలో 9వ తరగతికి ఖాళీలకు ఉమ్మడి కర్నూల్ జిల్లా (కర్నూల్ మరియు నంద్యాల ) నుండి దరఖాస్తులు స్వీకరించారు . 9 వ తరగతి ఖాళీలకు 1014 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్ష ఉదయం గం.11:15 నుండి మధ్యాహ్నం 01:45 గం!! ల వరకు 3 పరీక్షా కేంద్రాలలో నిర్వహించబడును.

అలాగే 11వ తరగతి ఖాళీలకు 1382 మంది దరఖాస్తు చేసుకున్నారు . 11వ తరగతికి ఉదయం గం.11:00 నుండి మధ్యాహ్నం 01:30 గం!! ల వరకు నిర్వహించబడును.. పరీక్ష 5 పరీక్షా కేంద్రాలలో నిర్వహించబడును.

దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావలసినదిగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ . పద్మావతి తెలియజేసారు. అభ్యర్థులు ఈ క్రింది వెబ్ సైట్స్ ద్వారా అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవలయును: హ్ట్ప్స్://ఋజశీఋఋ.స్త్రశీజ.ఱఅ/ లేదా ఒఒఒ.అజయిుఎఱంంఱశీఅ-ఒశ్రీఋంంఅఱఅవ.ఱఅ

గమనిక:- 1. అభ్యర్థులకు ఏమైనా సందేహాల నివృతి కొరకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించగలరు. 085212-294545



# సమాజ సేవలో ముందుండాలి

## -ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 31)

సమాజ సేవలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ముందుండాలని ప్రముఖ ప్రజా సేవకుడు చిన్న శ్రీశైలం యాదవ్ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో పేదలు, బలహీన వర్గాలు, మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణ కోసం హ్యూమన్ రైట్స్ సంస్థలు నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మానవ హక్కులపై అవగాహన పెంచడంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధార్థ,యూసుఫ్ గూడ యూత్ లీడర్ లవకుమార్, సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డా. బొర్రాన్ బాబు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

అక్షర విజేత దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లాలోని రవాణా శాఖ అధికారులు రాజకీయ నాయకులు అతిరథ మహారథులు. చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలను చూసి కష్టపడి చదివి అంచలంచెలుగా పైకి వచ్చినటువంటి వ్యక్తి అని పలువురు కొనియాడారు. ప్రతి మనిషిని ఆప్యాయంగా పలకరించే పలకరింపు కష్టపడే వాళ్ళుంటే అభిమానం చిన్నవాళ్లపై చూపించే ప్రేమ ఆయనకే సాధ్యమని తోటి సహచర రవాణా శాఖ అధికారులు వెంకటరమణా వ్యక్తిత్వం గురించి కొనియాడారు..రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన రోడ్డు రవాణా శాఖ అధికారులుప్రత్యేకంగా తెలంగాణ నుంచి ఈ పదవి విరమణ కార్యక్రమానికి 25 మంది అధికారులు హాజరయ్యారుఉద్యోగ విరమణ ఉద్యోగికి తప్పదని కానీ విరమణ పొందేక శేష జీవితం కుటుంబంతో హాయిగా సంతోషంగా జీవించాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగజేయాలని కార్యక్రమానికి వచ్చిన వక్తలు కొనియాడారు

# రాష్ట్రంలో అరాచక పాలన

## -అంబటి పై దాడి అమానుషం

## -నియోజవర్గ కోఆర్డినేటర్ రఘురామ్ నాయుడు



తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన కొనసాగుతోందని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ వడ్డీ రఘురామ్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడి చేయడం అమానుషమంటూ ఆయన మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అధికారన్నీ అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులను ఇబ్బందులు పెట్టడానికి చూస్తున్నారన్నారు. కలియుగ దైవం మీద అపహాస్యం చేసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, దానికి వైసీపీ నాయకులు ఏమైనా చేసారా అని ప్రశ్నించారు. ఈరోజు కూటమి ప్రభుత్వం వేసిన సిట్ మీద కూడా నమ్మకం లేదా అన్నారు. లడ్డులో కల్తీ లేదని సిట్ ఇచ్చిన రిపోర్టు మీద నమ్మకం లేదా అంటూ ఎద్దేవా చేశారు. ఈరోజు అంబటి రాంబాబు నిజాలు మాట్లాడుతున్నారని ఆయన ఇంటి మీద దాడులు చేయడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. ఈరోజు చేస్తున్న చర్యకు ప్రతిచర్య ఉంటుందని ఈ కూటమి ప్రభుత్వం మర్చిపోకూడ దన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు మా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎంతో సంయమనం పాటిస్తున్నారూ అంతే కాని చేతకాక కాదన్నారు. అంబటి రాంబాబు ఒక కాపు సామాజిక వర్గమని,. అంటే ఈ రాష్ట్రంలో ఉన్న కాపు సామాజిక వర్గానికి ఏమి మర్యాద ఇస్తున్నార న్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ ఇప్పుడు అదే అమలు చేస్తున్నారన్నారు. కూటమిది రెడ్ బుక్ రాజ్యాంగం అని జగన్మోహన్ రెడ్డి గుడ్ బుక్ రాజ్యాంగం కావాలనే చెప్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మీద పెరుగుతున్న వ్యతిరేకత చూసి, ఓర్వలేక పచ్చమూకలు దాడులకు పాల్పడుతు న్నాయన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని,. ఆ కలియుగ దైవం చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించండి

## -బేతి రెడ్డి ఉదయ వెంకట భాస్కర్ రెడ్డి

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుం దని 18 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బేతి రెడ్డి ఉదయ వెంకట భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. తాళ్ళ ముదునూరుపాడు హరిజన పేట లోని ఎస్సి కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను ఆయన సొంత నిధులు వెచ్చించి తొలగించారు. పిచ్చి మొక్కలును తొలగించడం కమ్యూనిటీ హాల్ ఎదురుగా ఉన్న డ్రైన్ గుర్రపు డెక్కతో నిండిపోవడంతో ఆ డ్రైన్ ను శుభ్రపరిచారు.



ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ హరిజన పేటలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ శిథిలవస్థకు చేరిందని దీనిని ఆనుకొని ఎన్నో కుటుంబాలు నివసిస్తున్నాయని చాలా కాలంగా ఇక్కడ అపరిశుభ్ర వాతావరణం నెలకొంది అన్నారు. పెరిగిన పిచ్చి మొక్కలు అక్కడ ప్రవహించే డ్రైన్ లో గుర్రపు డెక్క ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు అందువలన తమ సొంత నిధులతోని కమ్యూనిటీ హాల్ ప్రాంగణాన్ని ,డ్రైన్ ను శుభ్రపరచమని చెప్పారు. అదే విధంగా వార్డులోని ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. శిథిల అవస్థలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను పునః నిర్మించే విధంగా , స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్ కు కూటమి ప్రభుత్వానికి తెలియజేస్తామ న్నారు. వార్డులో ఏ విధమైన ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు కోరారు. ముదునూరుపాడు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందచేసిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట అక్షర విజేత

అనారోగ్య బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కుల్ని ప్రత్తిపాటి లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు అందచేశారు. శనివారం తన నివాసంలో లబ్ధిదారులతో మాట్లాడిన ప్రత్తిపాటి.. అనంతరం వారికి నగదు చెక్కులు అందించి ప్రభుత్వం తరుపున భరోసా అందించారు. మొత్తం 26 మంది లబ్ధిదారులకు రూ. 16.73 లక్షల విలువైన చెక్కులను ప్రత్తిపాటి స్వయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జగన్ ధనాశ నుంచే నకిలీమద్యం.. కల్తీనెయ్యి పుట్టాయి : ప్రత్తిపాటి

- దేశంలోనే గొప్ప ధనవంతుడిని కావాలన్న జగన్ అత్యాశే.. ప్రజల ప్రాణాల మీదకు వచ్చింది.- అధికారంలో జగన్ అమ్మించిన కల్తీమద్యం బాధితుల రోదన..వేదన ఇప్పటికీ చూస్తున్నాం.

- తన పాపాలు బయటపడతాయనే సీబీఐ సిట్ నివేదికపై జగన్ దుష్ప్రచారం చేయిస్తున్నారు.- చంద్రబాబు క్రెడిబులిటీ ముందు జగన్ దిగజారుడు రాజకీయాలు,. దుష్ప్రచారం ఎప్పటికీ నిలవవు.

- ముఖ్యమంత్రి రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతుంటే... మాజీ ముఖ్యమంత్రి అడ్డుకోవడం ఇక్కడే చూస్తున్నాం.

- ప్రజలు ఇచ్చిన 11 స్థానాలు కాపాడుకోవడంపై జగన్ దృష్టి పెడితే మంచిది. - సామాజిక పింఛన్ల పంపిణీ అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

చిలకలూరిపేట అక్షర విజేత

పేదలకు అందించే సామాజిక పింఛన్ల అందజేతలో దేశంలో మరే రాష్ట్రప్రభుత్వమూ చేయని విధంగా కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని, రాష్ట్ర ఆదాయంతో పనిలేకుండా చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.శనివారం ఆయన పట్టణంలోని 8వ వార్డు, శాంతినగర్, టిడ్కో గృహ సముదాయంతో (ఎన్టీఆర్ నగర్) పాటు.. చిలకలూరిపేట రూరల్ మండలం మురికి పూడి, నాదెండ్ల మండలం గణపవరం, యడ్లపాడు మండల కేంద్రాల్లో కూటమినాయకులతో కలిసి సామాజిక పింఛన్లు అందచేశారు. నియోజకవర్గం మొత్తం 35,745 మందికి 15.49 కోట్ల రూపాయల పెన్షన్లు అందజేశారు. పట్టణంలో 10,890 మందికి 4.83కోట్లు, రూరల్ మండలం 8389మందికి 3.60కోట్లు, నాదెండ్ల మండలం 8660 మందికి 3.73కోట్లు, యడ్లపాడు మండలం 7806 మందికి 3.33కోట్లు అందజేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. టిడ్కో గృహ సముదాయం వద్ద పింఛన్లు అందచేసిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

పెట్టుబడుల ఆకర్షణ...పథకాల అమల్లో చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలిచారు

దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా, ప్రతినెలా 1వ తేదీన సెలవు వస్తే, ముందురోజే పింఛన్లు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ ఆలోచనపై ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఇతర దేశాలు ప్రామాణికంగా తీసుకుంటున్నాయని, ఆచరణలో పెట్టేందుకు తహతహలాడుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. పింఛన్ల పంపిణీ, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం పథకం, అన్నా క్యాంటీన్ల తో పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేయడంతో పాటు, పెట్టుబడుల



ఆకర్షణలోనూ చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు.

దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25శాతం పెట్టుబడులు.. 18 నెలల్లో 25 లక్షల కోట్ల పెట్టుబడుల్ని రాష్ట్రానికి ఆకర్షించడం ద్వారా, చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్రం పెట్టుబడుల సాధనలోనూ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తల ఆలోచనలు ఏపీవైపు మళ్లించడంలో చంద్రబాబు విజన్ విజయం సాధించిందన్నారు.

జగన్ కల్తీమద్యం బాధితుల వేదన..రోదన ఇప్పటికీ చూస్తున్నాం

ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే, అందుకు అడ్డుపడే మాజీ ముఖ్యమంత్రిని ఈ రాష్ట్రంలో చూస్తున్నామని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. అభివృద్ధిని అడ్డుకుంటూ విధ్వంసాన్నే నమ్ముకున్న వారిని ప్రజలు ఎప్పటికీ నమ్మరని ఆయన చెప్పారు. జగన్ ఐదేళ్లలో అమ్మిన కల్తీ, హానికారక మద్యం బాధితుల వేదన, రోదనను ఇప్పటికీ ప్రత్యక్షంగా చూస్తున్నామని, వేలమంది ప్రాణాలు కోల్పోతే, లక్షలాది కల్తీ మద్యం బాధితులు అవయవ లోపాలతో ఇప్పటికీ నరకం అనుభవిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

దేశంలోనే గొప్ప ధనవంతుడిని కావాలన్న జగన్ అత్యాశ నుంచే నకిలీమద్యం...కల్తీనెయ్యి పుట్టాయి

ధనార్జనే ధ్యేయంగా, పరమ పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయించిన జగన్ తీరుపై యావత్ దేశమే సిగ్గుపడుతోందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో అందరికంటే గొప్ప ధనవంతుడిని కావాలనేది జగన్ కోరికని, దానిలో భాగంగానే నకిలీమద్యం.. కల్తీనెయ్యిని పుట్టించడం ద్వారా ఆయన క్షమించలేని దురాగతాలకు ఒడిగట్టాడన్నారు. జగన్ ఇప్పటికైనా తన విధ్వంసకర ఆలోచనలు మానుకోవాలని, ప్రజల్ని అవాస్తవాలతో నమ్మించే ప్రయత్నాలు మానుకోవాలని, చంద్రబాబు అభివృద్ధికి అడ్డుతగిలే ప్రయత్నాలు విడనాడాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు క్రెడిబులిటీ ముందు... జగన్ విధ్వంసకర ఆలోచనలు, దిగజారుడు రాజకీయాలు, కుట్రలు ఎప్పటికీ నిలబడవని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికే వైసీపీ ఎదురుదాడి..

సీబీఐ, సిట్ స్పష్టంగా లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వాడారని తేల్చినా, పాలులేకుండా కెమికల్స్, రసాయనాలతో తయారుచేసిన నెయ్యిని వినియోగించారని స్పష్టంగా పేర్కొన్నా, వైసీపీ తమకు క్లీన్ చిట్ ఇచ్చినట్టు ప్రజల్ని నమ్మించే ప్రయత్నాలు చేస్తోందని ప్రత్తిపాటి ఆరోపించారు. కొన్ని మీడియా సంస్థలు కూడా జగన్ కు వత్తాసు పలుకుతూ ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేయడం మంచిదికాదని, బాధ్యతాయుతంగా వాస్తవాలు ప్రజలముందు ఉంచాలని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికే వైసీపీ ఎదురుదాడి చేస్తోందన్నారు. కల్తీనెయ్యి వినియోగించారని తేల్చాక కూడా అదే ఎదురుదాడిని నమ్ముకోవడం వైసీపీ అజ్ఞానమన్నారు. తనకు ప్రజలిచ్చిన 11 స్థానాలు నిలబెట్టుకునే ప్రయత్నాలు కూడా జగన్ చేయడం లేదని ఆయన ఎద్దేవాచేశారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు,



మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, ఇనగంటి జగదీష్, అమరా రమాదేవి, కొత్త కుమారి, జంగా సుజాత, బేరింగ్ మౌలాలి, ముకిరి సతీష్ , దాసరి సురేష్, చెన్నుపాటి నాగరాజు, చిగురుపాటి రాజా, బడుగు జాకోబు రాజు, పెంట్యాల శేషయ్య, కెల్లంపల్లి ఆచయ్య, వలేటి హిమవంతరావు, పోపూరి వెంకయ్య, పోపూరి రాఘవయ్య, కాకుమాను చంటి, పోపూరి రత్తయ్య, పోపూరి రామారావు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, తెలుగు మహిళా నాయకులు, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పడి లేచే కెరటం వైఎస్ఆర్ కాంగ్రెస్

**నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘురామ్ నాయుడు**

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పడి లేచే కెరటం రాబోయే ఎన్నికలలో పార్టీ ఘనవిజయం సాధించడమే గాక ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ వడ్డీ రఘురామ్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. సవిత్రూ పేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28న తాడేపల్లిగూడెంలో జరిగిన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజవర్గం లో వైఎస్సార్ సీపీ చాలా బలంగా ఉంది అని నిన్న సమావేశం ద్వారా తేటతెల్లమైందన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, లా అండ్ ఆర్డర్ ని అదుపులో ఉంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు ఆయన సూచనలు, సలహాలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వంలో మంజూరైన రహదారులు, అవిధి కార్యక్రమాలను మాత్రమే పూర్తి చేస్తోందన్నారు. బ్రహ్మానందరెడ్డి మార్కెట్ అమ్మకం అంటూ వస్తున్న వార్తలపై ఆయన మండిపడ్డారు. అటువంటి దుశ్చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వ్యాపారస్తులు ఎవరు భయపడ వద్దని వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. వ్యక్తిగత విమర్శలకు మా దగ్గర చోటు లేదని, తాడేపల్లిగూడెం అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ అన్యాయం జరిగినా ప్రజలకు ఇబ్బంది పడినా వైఎస్సార్ సీపీ ఖచ్చితంగా ఖండిస్తుందన్నారు. కొట్టు సత్యనారాయణ అయినా నేను అయినా పార్టీ కోసమే పనిచేస్తాం తప్ప వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, తమ మధ్య ఎటువంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు తూచా తప్పకుండా పాటించడమే మా పని అన్నారు. స్థానిక కార్యకర్తలు గోదావరి మాత్రమే కోరుకున్నారని వారు ఎవరైనా సరే నేరుగా మాట్లాడి సమస్యలు చెప్పవచ్చు అన్నారు. నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్త కన్వీనర్ గానే భావించాలన్నారు. ప్రతీ కార్యకర్తను కలుస్తా అని, క్షేత్రస్థాయిలో ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకుని కార్యకర్తల సలహాలు, సూచనలు తీసుకుని అందరిని కలుపుకుని ముందుకు వెళతామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేవిధంగా పోరాటం చేస్తామన్నారు. ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం చేసిన చర్యలకు ప్రతిచర్య ఉంటుందన్నారు. ప్రభుత్వమే



మద్యపానాన్ని ప్రోత్సహించడం, బెల్టుషాపులు ఏర్పాటు చేస్తూ ప్రజలను తాగుబోతులను చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం మంచి పనులు చేస్తే అభినందిస్తామని, ప్రజలను మోసం చేస్తే ఖచ్చితంగా ప్రతిఘటిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు డిజిటల్ కార్డులు, ఇన్సూరెన్స్ లు అందించే విధంగా జగన్మోహన్ రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ శేషులత, జడ్పిటిసి ఉప్పులూరి వరలక్ష్మి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గుండుమొగుల బలుసులు, మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, మాకరాజు సతీష్, రాజా త్రినాధ్, బండి నర్సి, కాకర్ల శ్రీనివాస్, పట్నాల గణపతి, బూడి దుర్గప్రసాద్, తానేటి అజయ్, చిన్నం సురేష్, వింజమూరి శ్రీనివాస్, గోకా వెంకటేశ్వర రావు, హస్తకళల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మానుకొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా విజేత తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ





చిలకలూరిపేట అక్షర విజేత

చిలకలూరిపేట స్థానిక విజేత తెలుగు జాతీయ దినపత్రిక 2026 క్యాలెండర్ను మాజీ శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ఆవిష్కరించబడింది ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఈనాడు అనేక దినపత్రికలు ఉన్నప్పటికీ లాభాపేక్ష లేకుండా ప్రజల కష్టాలను నిర్మొహమాటంగా రాసేటటువంటి ఏకైక దినపత్రిక విజేత తెలుగు జాతీయదినపత్రిక అనడంలో ఎటువంటి సందేహం లేదు ప్రజా సమస్యల గూర్చి నిర్మొహమాటం లేకుండా వార్తలు అందించే సాధనం విజేత తెలుగు జాతీయ దినపత్రిక .ప్రముఖ దినపత్రికలకు దీటుగా వార్తలను సేకరించడంలో నిజాయితీగా ప్రజా సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో పాత్ర వహిస్తున్నది విజేత తెలుగు జాతీయదినపత్రిక అని ప్రతిపాటి వారు ఉద్ఘాటించారుఈ కార్యక్రమంలో విజేత తెలుగు జాతీయ దినపత్రిక ఆర్సి ఇన్చార్జి పి మనోహర్ వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ షేక్ కరిముల్లా మరియు నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరు సదాశివరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు



# సూపర్ సిక్స్ పథకాలను సూపర్ గా అమలు చేస్తున్న ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

-ఒకరోజు ముందుగానే పెన్షన్ల కార్యక్రమం లో పాల్గొన్న

-మంత్రాలయం కూటమి ప్రభుత్వం ఇన్చార్జులు. ఎ.న్. రాఘవేంద్ర రెడ్డి వాల్మీక లక్ష్మన్న. ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి

అక్షర విజేత మంత్రాలయం:

కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం తోవి గ్రామంలో పెన్షన్ల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బీ లక్ష్మణ, బిజెపి పార్టీ ఇంచార్జ్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి హాజరై నారు పెన్షన్ల కార్యక్రమం వారి చేతుల మీదుగా జరిగింది.

ఏం రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఒకటో తారీకు సెలవు దినం కాబట్టి ఒకరోజు ముందుగానే పెన్షన్లు ఇస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు పేదల కొరకు శ్రమిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్ చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నారని రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏర్పడడానికి ముఖ్యమైన వ్యక్తి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కె పవన్ కళ్యాణ్ అని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు . రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె పవన్ కళ్యాణ్ . సారథ్యంలో ఒకపక్క రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తూనే మరొక పక్క సూపర్ సెక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని వాల్మీకి బి లక్ష్మణ తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్. ఎంతో శ్రమిస్తున్నారని వాల్మీకి బి లక్ష్మన్న తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలకు, రాష్ట్ర అభివృద్ధికి, కేంద్రం నుంచి నిధులను విడుదల చేస్తుందని విష్ణువర్ధన్ రెడ్డి . తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీపీ చైర్మన్ టిప్పు సుల్తాన్,, సింగల్ విండో చైర్మన్లు కుంటనాల మారెప్ప, వెంకటపతి రాజు, టిడిపి మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, జనసేన పార్టీ మంత్రాలయం మండల అధ్యక్షులు బివి రవిచంద్ర, జనసేన పార్టీ కౌతాళం మండల అధ్యక్షులు పి సుమిత్ర, జనసేన పార్టీ పెద్ద కడ బూర్ మండల అధ్యక్షులు జి బజారి, జనసేన పార్టీ కోసిగి మండల అధ్యక్షులు సి వీరారెడ్డి, మరియు కౌతాళం మండల జనసేన పార్టీ నాయకులు ఎస్ చిన్న, వై నాగేష్, తిక్కయ్య, ఈ రప్ప , లింగన్న, నరసింహులు,టిడిపి సీనియర్ నాయకులు అడిగొప్ప గౌడు, సతీష్ నాయుడు, శంకరు, రామలింగ మరియు పెద్ద ఎత్తున టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు






# కొక్కో క్రీడల్లో నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నారాయణఖేడ్)
నారాయణఖేడ్ మండల పరిధిలోని తహసీల్దార్ మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడాపోటీల్లో నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. కొక్కో విభాగంలో పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానం, విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరేష్‌కుమార్ చారి మాట్లాడుతూ, మండల స్థాయిలో విద్యార్థులు ఇలాంటి ప్రతిభను కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.
క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కిషన్, ప్రిన్సిపాల్ నిర్మల, పీఈటీ వంశీ, గీత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 12 వ వార్డులో ప్రచారాన్ని నిర్వహిస్తున్న పులి మామిడి మమత



సదాశివ పేట)
సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత తన వార్డు ప్రజలతో మమేకమై అందరితో కలిసి మెలిసి ప్రతి గడప గడప తిరుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి భారీ మెజారిటీ అందించాలన్నారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం నా భర్త అయిన పులిమామిడి రాజును 12వ వార్డు తరపున మాపై నమ్మకం ఉంచి మీరందరూ మీ యొక్క అమూల్యమైన ఓటును వేసి గెలిపించారని గుర్తుచేశారు. 12 వ వార్డులో ప్రతి వాడలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి వాటిని తీర్చామని, ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో రకంగా మాకు తోచిన సహాయాన్ని అందించామని, ఇంకా రానున్న రోజుల్లో కూడా మా యొక్క సేవలను 12 వ వార్డు ప్రజలకు అందిస్తామని, అదేవిధంగా ఇప్పుడు కూడా మన వార్డును ఇంకా అభివృద్ధి చేసుకోవడానికి మీరందరూ ఏకమై మాపై నమ్మకం ఉంచి ఈసారి భారీ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. నేను చెప్పడం కాకుండా మీరే గమనించి, మన వార్డు అభివృద్ధిని చూసి, ఓటెయ్యాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు మాధవి, శశికళ, రాణి, పుష్పమ్మ, కృష్ణవేణి, అనిత, అనిల్, గుణాకర్, వేణు, చిన్న, జిజ్జు, రాము, సోమ శంకర్, ఫయాజ్, జబ్బార్, ఫహీం, ఇలియాస్, మల్లేశం, శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, సురేష్, చోటు, షకీల్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు మరియు ఉషాకిరణ్ యూత్ సభ్యులు,12వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువే భవితకు బంగారు బాట

## ప్రతి చిన్నారి చదువుకోవాలి

## బాలల హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం

## అవగాహన సదస్సులో ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి బాధ్యులు

నారాయణఖేడ్, జనవరి 31)
చదువే భవితకే బంగారు బాట వేస్తుందని,ప్రతి చిన్నారి చదువుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.ఖైసర్ అన్నారు. శనివారం వీధి బాలల దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ టాలెంట్ స్కూల్‌లో విద్యార్థుల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..విద్య బాలల హక్కు అని, విద్యతోనే పిల్లల జీవితాలలో వెలుగులు నిండుతాయని,చదువే సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తి అని పేర్కొన్నారు.





బాలలపై ఎలాంటి వివక్ష,బాల కార్మిక వ్యవస్థ ఉండకూడదని, పిల్లలకు విద్య, ఆరోగ్యం,భద్రత వంటి హక్కులు తప్పనిసరిగా కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గైనికాడి సురేష్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఎన్టీఆర్ భరోసా పెంక్షన్లు పంపిణీ చేసిన పంచకర్ల

అక్షర విజేత పెందుర్తి:: పెందుర్తి నియోజకవర్గం పరవాడ(మం) ముత్యాలమ్మ పాలెం గ్రామంలో వృద్దులకు, వికలాంగులకు, మరియు వితంతువులకు జనసేన ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షుడు,పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా పెంక్షన్లు అందజేశారు,ఒకటొ తేది ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే శనివారం ఇంటింటికి వెళ్లి అందజేయడంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు,ఎంపిడిఒ రమేష్, సెక్రటరీ రజిని, ముత్యాలమ్మ పాలెం గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, ఎంపిటిసి దేవి రవి,మండల కో ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న,మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు, జనసేన నాయకులు అర్జిలి అప్పలరాజు, బురిడీ రామ గోవింద, వార్డు అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొత్త పాలెంలో పెంక్షన్ల పండుగ



అక్షర విజేత. గోపాలపట్నం::
ఎప్పటిలాగే ఒకటో తేదీ రానె వచ్చింది,ప్రతీ ఇంటా పండగె ఎలాగంటారా సచివాలయ సిబ్బంది, నాయకులు ఒకటో తేదీ వచ్చిందంటె ఇంటింటికీ వెళ్లి పరామర్శించి మరీ పెంక్షన్ల అందజేస్తారు,వికలాంగులకు,వితంతువులకు,వృద్దులకు,ప్రభుత్వం ఒకటవ తేదీ తూర్పు తెల్లవారకముందె పెంక్షన్ల ను అందజేసె ఏర్పాటు చేసింది,దీనిలొ భాగంగా 89వ వార్డు కొత్త పాలెం పరిధిలో పెంక్షన్ల ను తెల్లవారె వార్డు కార్పోరేటర్ దాడి వెంకట రామేశ్వరరావు,వార్డు తెదేపా అధ్యక్షుడు బొడ్డేటి విజయ్ కలిసి ఇంటింటికీ వెళ్లి పెంక్షన్ దారులను పలకరించి మంచి చెదులు తెలుసుకుని పెంక్షన్లు అందజేశారు,దీంతొ కొత్త పాలెంలో పండగ వాతావరణం నెలకొంది, లబ్దిదారుల కళ్లలొ ఆనందం తొణికిసలాడింది,సి.ఎం కు డి.సి.ఎం కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో వార్డు నాయకులు అల్లు సురేష్,కాంత్,చరన్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

అక్షర విజేత మెంటాడ:
మండలంలో ఆర్ డి ఎస్ ఎస్ ఫీడర్ బైఫ్రికేషన్ వర్క్ మరియు క్రొత్తగా పోల్స్ వేయటం లైన్ వేయుటకు 11కే వి ఆంధ్ర ఫీడర్ మరియు 11కే వి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఫీడర్ పరిధిలో ఉన్న చల్లపేట, బాడెవలస, జక్కువ, అమరాయవలస, జయతి, కొండాలింగాలవలస పంచాయతీ, చింతాడవలస, చింతలవలస, పిట్టాడ, జి టి పేట, ఆగురు పంచాయతీ, గుర్ల, ఆంధ్ర పంచాయతీ, లోతుగెడ్డ పంచాయతీ పరిధిలోగల అన్ని గ్రామాలలో ఉదయం10నుండి 17 గంటల వరకువిద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ కార్య నిర్వహణ అధికారి బి. రఘు ఒక ప్రకటనలో తెలియజేశారు .

# సూక్ష్మ నీటి సేద్యం ద్వారా తక్కువ నీటి తో ఎక్కువ దిగుబడులు

జహీరాబాద్)
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో సూక్ష్మ నీటి సేద్యం ద్వారా ఉద్యాన పంటలను సాగు చేస్తున్న రైతుల వ్యవసాయ క్షేత్రాల ను జిల్లా ఉద్యాన. అధికారి పి. సోమేశ్వర రావు సందర్శించి తగు సూచనలు చేశారు. ఈ సూక్ష్మ నీటి సేద్యం ద్వారా తక్కువ నీటి తో ఎక్కువ దిగుబడులు రైతులు సాధిస్తున్నారని తెలిపారు. ఈ సూక్ష్మ నీటి సేద్యం ద్వారా దీర్ఘ కాలిక పంటలు సాగు చేసుకోవచ్చని .మరియు కలుపు నివారణ కు కూడా ఈ సూక్ష్మ సేద్యం దోహద పడుతుందని తెలిపారు. సూక్ష్మ సేద్యం ద్వారా సాగు చేస్తున్న పంటలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ క్షేత్ర స్థాయి ప్రోగ్రామ్ ఉద్యాన అధికారి మౌనిక రెడ్డి, జైన కంపెనీ ప్రతి నిధులు విజయ్, స్వామి,గొల్ల రాజా రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## బొందిమడుగుల టి.ఎం. రమేష్ ను హత్య బహుజన ఉద్యమంపై దాడి ప్రభుత్వం తక్షణమే స్పందించాలి : రామతీర్థం అమరేష్

అక్షర విజేత ఎమ్మిగనూరు:
ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టి.ఎం. రమేష్ ను ట్రాక్టర్‌తో గుద్ది, రాళ్లతో కొట్టి అత్యంత కిరాతకంగా హత్య చేయడం అత్యంత అమానుషం, దుర్మార్గం. ఇది కేవలం ఒక వ్యక్తి హత్య కాదుడ ఇది బహుజన సమాజంపై, సామాజిక న్యాయంపై, ప్రజాస్వామ్యంపై జరిగిన నేరుగా దాడి అని బహుజన సమైక్య సమితి తీవ్రంగా ఖండిస్తోంది.
ఈ సందర్భంగా బహుజన సమైక్య సమితి ( బి ఎస్ ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో ఉన్న మృతుడు యం అర్ పి యస్ యస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఎం. రమేష్ భౌతికకాయాన్ని సందర్శించి , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దారుణ ఘటనలో కుటుంబానికి తాము అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అమరేష్ మాట్లాడుతూ, "కర్నూలు జిల్లాలో బహుజనులపై, ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గంపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం. పత్తికొండ డివిజన్‌లో సామాజికంగా ఎదుగుతున్న మాదిగ నాయకులపై వరుసగా దాడులు జరుగుతున్నాయి . దీనికి ప్రధాన కారణం పోలీస్ వ్యవస్థ నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం" అని ఘాటుగా వ్యాఖ్యానించారు..
దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి, వారిపై అట్రాసిటీ చట్టం సహా కఠినమైన చట్టాలు ప్రయోగించి అత్యంత కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ పరిహారం ప్రకటించి, పూర్తి న్యాయం చేయాలని కోరారు. ఈ కేసును ప్రభుత్వం సుమోటోగా స్వీకరించి, దాడుల వెనుక ఉన్న కుట్ర కోణాన్ని కూడా విచారించాలని డిమాండ్ చేశారు. అమరేష్ మరింతగా హెచ్చరిస్తూ, రమేష్ అన్న కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు ఉద్ధృతం చేస్తాం. బహుజన నాయకుల రక్తాన్ని వృథా కానివ్వం. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. బొందిమడుగుల టి.ఎం. రమేష్ కుటుంబానికి బహుజన సమైక్య సమితి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రకటించించారు. ఈ కేసు విషయంలో అన్ని సంఘాల అభిప్రాయాలు మేరకు ఏక నిర్ణయంతో ముందుకు వెళ్తామని కూడా తెలిపారు.

## ముగింపు వేడుకలను విజయవంతంగా నిర్వహించాలి:: కలెక్టర్

అక్షర విజేత విశాఖ బ్యూరో:: ఎనిమిది రోజుల పాటు ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన విశాఖ ఉత్సవ్ ముగింపు వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు,శనివారం ఉదయం తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమావేశమై ఈ మేరకు సూచనలు చేశారు,వివిధ పోటీల్లో విజేతలకు అందజేసే బహుమతుల వివరాలు, మెమోంటోలు, ప్రశంసా పత్రాలను సిద్దం చేసుకోవాలన్నారు,ప్రధాన వేదిక వద్ద అదనంగా సోఫాలు, కుర్చీలు వేయించాలని, అతిథులకు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు,వేడుకల నిర్వహణలో



భాగస్వామ్యమైన, సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు,ఆఖరి రోజు సందర్శకులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు, ఈవెంట్ ఆర్గనైజర్లకు సూచించారు,ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా పరమైన అంశాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని, సమన్వయంతో వ్యవహరించాలని చెప్పారు,ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, టూరిజం, విద్యుత్, ఫైర్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గునుపూడిలో కొత్త పెన్షన్లు అందజేసిన సర్పంచ్ అయినంపూడి

నక్కపల్లి, అక్షర విజేత :మండలంలోని గునుపూడి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ అయినంపూడి చిన పేర్రాజు (బాబు) ఆధ్వర్యంలో శనివారం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగాసర్పంచ్ అయినంపూడి చిన పేర్రాజు (బాబు) పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి ఆ గ్రామానికి చెందిన వాడపర్తి సత్యవతి సహా పలువురికి కొత్త పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి అధికారి చిరంజీవి, విఆర్ఓ రామకృష్ణ, సచివాలయ సిబ్బంది జి. శ్రీనివాస్, వార్డు సభ్యులు ఏ.పద్మావతి, పి. కాంతమ్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఒకరోజు ముందు గానె పెంక్షన్లు అందజేస్తూ

అక్షర విజేత గోపాలపట్నం:: ఎన్టీఆర్ బరోస పెంక్షన్లు పంపిణీ ఒకరోజు ముందుగానే రాష్ట్రం అంతటా అందజేశారు,ఒకటొ తేది ఆదివారం రావటం తొ శనివారం వేకువజామున లబ్దిదారులకు అందజేశారు,దీనిలొ భాగంగా పశ్చిమ లొ ఎమ్మెల్యే గణబాబు చేతులమీదుగా 59,60, వార్డు లలొ లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి వాల్లను ఆప్యాయంగా పలకరించి మంచి చెదులు తెలుసుకుని పెంక్షన్లు అందజేశారు,అలాగె 90 వ వార్డు లొ ఎమ్మెల్యే తనయుదు యువనేత మౌర్య సింహ చేతులమీదుగా పెంక్షన్లు అందజేసి లబ్దిదారుల కుసలం అడిగి తెలుసుకున్నారు, కార్యక్రమంలో కూటమి నేతలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



